**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.17-05-2018.**

# బాలల సంరక్షణ, హక్కుల పరిరక్షణపై సంబంధిత అధికాదులతో పరస్పర సహకారం మరియు సమన్వయ సమావేశం

బాలల హక్కుల పరిరక్షణ, సంరక్షణ మరియు వారికి మంచి భవిష్యత్ అందించడం ద్వారా వారి జీవితాలను బాగుపరచాలనే దృఢ సంకల్పంతో పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు విజయవాడ పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతుంది. ఈ క్రమంలో బాలల పరిరక్షణ కోసం ప్రతి పోలీస్‌స్టేషన్‌లో "బాలమిత్ర"ను ఏర్పాటు చేయడం, తద్వారా సమాజంలో వీధి బాలలు మరియు బాలకార్మిక వ్యవస్థను రూపు మాపేందుకు ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్ళడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో తప్పిపోతున్న బాలలు, బాలల సంరక్షణ మరియు హక్కుల పరిరక్షణ కోసం వివిధ ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థల వారు నిర్వహించే పాత్ర, వాటి మధ్య పరస్పర సహకారం మరియు సమన్వయంపై విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలమేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో ది.17.05.2018న సమావేశం నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయం స్పెషల్ బ్రాంచ్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ఈ సమావేశంలో తప్పిపోయిన బాలలు మరియు బాలల అక్రమ రవాణా గురించి, బాలలపై లైంగిక దాడులు, వాటిని కట్టడి చేసేందుకు అవలంభించాల్సిన చర్యల గురించి చర్చించడం జరిగింది. అలాగే చైల్డ్ లేబర్ మరియు బాలలను పనుల్లో పెట్టుకున్న యాజమాన్యాలపై చర్యలు, జువనైల్ జస్టిస్ చట్టం, ఫోక్సో చట్టం, ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజస్ యాక్ట్ మరియు డొమెస్టిక్ వైలెన్స్ తదితర చట్టాల గురించి చర్చించి అవగాహన కలిగించడం జరిగింది. అలాగే బాలల నేరాలు, బాలలకు సంబంధించిన సంరక్షణాలయాలో వసతి ఏర్పాట్లు, అనాద పిల్లలను చట్టబద్ధంగా దత్తత స్వీకారం గురించి, బాల్య వివాహాలు అరికట్టేందుకు తీసుకుకోవాల్సిన చర్యలు, బాలలకు సంబంధించి వైద్యపరమైన సహాయం గురించి చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు ప్రభుత్వ సంస్థల అధికారులు, ఎన్.జి.ఓ.లు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు చైల్డ్ వాలంటీర్ల సందేహాలకు సమాధానాలు తెలియజేసి వాటిని నివృత్తి చేసి, తగిన సూచనలు సలహాలు అందించడం జరిగింది.

పోలీస్ కమీషనర్ కార్యాలయం నిర్వహించిన ఈ సమావేశంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి డా॥ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, క్రైమ్స్ ఏడిసిపి శ్రీమతి ష్రీన్ బేగం, సిసిఆర్‌బి ఏసిపి శ్రీ రత్నం మరియు సి.డబ్ల్యూ.సి., ఉమెన్ & చైల్డ్ డెవెలెప్‌మెంట్, చైల్డ్ లేబర్, చైల్డ్ వెల్‌ఫేర్ తదితర శాఖల అధికారులు, హెల్ప్ ఆర్గనైజేషన్ మరియు ఎన్.జి.ఓ.లు, చైల్డ్‌లైన్ వాలంటీర్లు, కేర్ & షేర్, నవజీవన్ బాలభవన్, చైల్డ్‌లైన్-1098 తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

--xx--